# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 2017 రిపబ్లిక్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన జాయేద్ అల్ నహ్యాన్ ఏ దేశ రాజు?

1) అబుదాబీ 2) సౌదీ అరేబియా 3) యు.ఎ.ఇ. 4) ట్రినిడాడ్ అండ్ టుబాగో

**2.** కిందివాటిలో రియో ఒలింపిక్స్‌కు సంబంధించి సరికాని అంశం?

1) తొలి స్వర్ణ పతక విజేత గిన్ని థ్రాషర్ (అమెరికా).

2) హైజంప్‌లో మరియప్పన్ తంగవేలు స్వర్ణం సాధించారు.

3) ప్రారంభ వేడుకల్లో భారత జాతీయ పతాకాన్ని అభినవ్ బింద్రా పట్టుకున్నారు.

4) ముగింపు వేడుకల్లో భారత జాతీయ పతాకాన్ని సాక్షిమాలిక్ ప్రదర్శించారు.

**3.** ఐ.సి.సి. మహిళల క్రికెట్ జట్టులో స్థానం పొందిన భారత క్రీడాకారిణి ఎవరు?

1) స్మృతి మంధన 2) మిథాలీ రాజ్ 3) హర్మన్ ప్రీత్‌కౌర్ 4) మరియమ్మ కోషీ

**4.** అంతర్జాతీయ హాకీ సమాఖ్య అధ్యక్షుడిగా ఎన్నికైన నరీందర్ బాత్రా గురించి కిందివాటిలో సరైంది?

1) ఆ పదవి చేపట్టిన తొలి భారతీయుడు 2) తొలి ఆసియా వ్యక్తి

3) తొలి ఐరోపాయేతర వ్యక్తి 4) అన్నీ సరైనవే

**5.** కిందివారిలో అత్యధిక గ్రాండ్ స్లామ్‌లు సాధించిన మహిళా క్రీడాకారిణి?

1) స్టెఫీగ్రాఫ్ 2) సెరెనా విలియమ్స్ 3) మార్గరెట్ కోర్ట్ 4) వీనస్ విలియమ్స్

**6.** అంతర్జాతీయ టెన్నిస్‌లో సానియా మీర్జాకి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?

ఎ) సిన్సినాటి ఓపెన్‌లో సానియా జోడీ బార్బరా స్ట్రికోవా (చెక్ రిపబ్లిక్)

బి) ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో ఇవాన్ డోడిగ్ (క్రోయేషియా) ఆమెకు జోడీ

1) ఎ మాత్రమే సరైంది 2) బి మాత్రమే సరైంది 3) రెండూ సరైనవే 4) ఏదీకాదు

**7.** 2016 కబడ్డీ ప్రపంచ కప్‌లో భారత్ విజయం సాధించింది. ప్రపంచ కప్ కబడ్డీలో భారత్ వరుసగా విజయం సాధించడం ఇది ఎన్నోసారి?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**8.** ప్రపంచ బాక్సింగ్ దిగ్గజం మహ్మద్ అలీ ఇటీవల ఏ వ్యాధితో మరణించారు?

1) క్షయ 2) డెంగీ 3) హార్ట్ ఎటాక్ 4) పార్కిన్సన్

**9.** కిందివాటిలో 2017 తిరుపతి సైన్స్ కాంగ్రెస్‌కు సంబంధించి సరికాని అంశం?

1) ఇది 104వ సైన్స్ కాంగ్రెస్.

2) ఈ సమావేశానికి మొత్తం తొమ్మిది మంది నోబెల్ విజేతలు హాజరయ్యారు.

3) 'దేశాభివృద్ధికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం' అనే ఇతివృత్తంతో సమావేశాలు నిర్వహించారు.

4) పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఈ సమావేశాలు నిర్వహించారు.

**10.** ఇటీవల భారతదేశం ఫ్రిగెట్ యుద్ధ నౌకల తయారీకి ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది?

1) అమెరికా 2) రష్యా 3) జర్మనీ 4) ఇంగ్లండ్

**11.** 22వ ప్రపంచ పర్యావరణ సదస్సుకు సంబంధించి కిందివాటిలో సరికాని అంశం?

1) ఈ సదస్సును మొరాకోలోని మారకేష్‌లో నిర్వహించారు.

2) భారత్ తరఫున అనిల్ మాధవ్ దవే పాల్గొన్నారు.

3) 2016లో సాధారణం కంటే 2 °C అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

4) అన్నీ సరైనవే

**12.** అంతర్జాతీయ సమావేశాలు – నిర్వహించిన ప్రదేశాలను జతపరచండి.

| సమావేశాలు | ప్రదేశాలు |
|---|---|
| i) అపెక్ సదస్సు | a) అమృత్‌సర్ |
| ii) హార్ట్ ఆఫ్ ఆసియా సదస్సు | b) లిమా |
| iii) జి – 20 సదస్సు | c) పోర్లమార్ |
| iv) నామ్ సదస్సు | d) హాంగ్ జూ |

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-b, ii-a, iii-d, iv-c
4) i-a, ii-c, iii-b, iv-d

**13.** 2017 పద్మ పురస్కారాలకు సంబంధించి కిందివాటిలో సరికాని అంశం?

1) 7 పద్మవిభూషణ్, 7 పద్మభూషణ్, 75 పద్మశ్రీ అవార్డులు ప్రకటించారు.

2) ఆరుగురు విదేశీయులు ఉన్నారు. ఈ ఏడాది అయిదుగురికి మరణానంతరం అవార్డు ప్రకటించారు.

3) మొత్తం 8 మంది తెలుగువారు పద్మ అవార్డులు పొందారు.

4) 19 మంది మహిళలు పద్మ అవార్డులకు ఎంపికయ్యారు.

**14.** కిందివారిలో పద్మ అవార్డులు పొందిన క్రీడాకారుల్లో లేనివారు?

1) సాక్షి మాలిక్
2) దీపా కర్మాకర్
3) దీపా మాలిక్
4) పి.వి. సింధు

**15.** 2016 నోబెల్ శాంతి బహుమతి పొందిన జువాన్ మాన్యుయేల్ శాంటోస్ ఎవరు?

1) ఈయన కొలంబియా అధ్యక్షుడు

2) కొలంబియా ప్రధానమంత్రి

3) కొలంబియా వామపక్ష గెరిల్లా నేత

4) కొలంబియాలో ఐక్యరాజ్యసమితి శాంతి దూత

**16.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన మహాచక్రి సిరింధోర్న్‌కు సంబంధించి సరైన అంశం?

1) 2017 పద్మభూషణ్ పొందారు.

2) తొలి ప్రపంచ సంస్కృత అవార్డు అందుకున్నారు.

3) 1, 2 సరైనవి

4) 1 సరైంది, 2 సరైంది కాదు

**17.** 2016 జ్ఞానపీఠ్ అవార్డు పొందిన శంఖఘోష్ ఏ భాషా రచయిత?

1) గుజరాతీ
2) మరాఠీ
3) బెంగాలీ
4) ఒడిశా

**18.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన రచనలు, వాటి రచయితలను జతపరచండి.

| రచనలు | రచయితలు |
|---|---|
| i) స్లీపింగ్ ఆన్ ద జూపిటర్ | a) అనురాధా రాయ్ |
| ii) ద సెల్ అవుట్ | b) పాల్ బీటీ |
| iii) ద వెజిటేరియన్ | c) హాన్ కాంగ్ |
| iv) కౌ అండ్ కంపెనీ | d) పరాశర్ కులకర్ణి |

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-a, iv-b

**19.** ప్రపంచ అందాల పోటీలకు సంబంధించి కిందివాటిలో సరైన అంశం?

1) మిస్ యూనివర్స్ 2016 విజేత ఇరిస్ మిట్టెనరీ
2) 2016 మిస్ వరల్డ్ స్టెఫానీ డెల్ వాలె
3) మిస్ యూనివర్స్ పోటీల్లో రోష్మిత హరిమూర్తి, మిస్ వరల్డ్ పోటీల్లో ప్రియదర్శిని ఛటర్జీ భారత్ తరపున పాల్గొన్నారు.
4) అన్నీ సరైనవే

**20.** ఇటీవల యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కేంద్ర హిందీ సలహా సంఘానికి సభ్యుడిగా ఎన్నికయ్యారు. అయితే ఆ సంఘానికి అధ్యక్షుడిగా ఎవరు వ్యవహరిస్తారు?

1) కేంద్ర హోంశాఖ మంత్రి
2) కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి
3) ప్రధానమంత్రి
4) ఉప రాష్ట్రపతి

**21.** కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) తపాలా శాఖ డైరక్టర్ జనరల్‌గా బి.వి.సుధాకరరావు నియమితులయ్యారు.
2) అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సభ్యురాలిగా నీతా అంబానీ ఎంపికయ్యారు.
3) ఐ.ఒ.సి. అథ్లెటిక్స్ కమిటీలో సభ్యురాలిగా సైనా నెహ్వాల్ ఎన్నికయ్యారు.
4) అంతర్జాతీయ లా కమిషన్‌కు టి.ఎస్. కృష్ణమూర్తి నియమితులయ్యారు.

**22.** ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆంటోనియో గుటెరస్ ఎవరు?

1) పోర్చుగల్ మాజీ ప్రధాని
2) పోర్చుగల్ మాజీ అధ్యక్షుడు
3) పోర్చుగల్ ప్రస్తుత ప్రధాని
4) పోర్చుగల్ ప్రస్తుత అధ్యక్షుడు

**23.** కింది అంశాల్లో సరికానిది గుర్తించండి.

1) రియో ఒలింపిక్స్‌కు గుడ్‌విల్ అంబాసిడర్‌గా ఎ.ఆర్. రెహమాన్ నియమితులయ్యారు.
2) సచిన్ తెందూల్కర్, అభినవ్ బింద్రా, సల్మాన్‌ఖాన్‌లు రియో అంబాసిడర్‌లుగా వ్యవహరించారు.
3) అసోం పర్యటక శాఖకు అంబాసిడర్‌గా ఉండేందుకు తెందూల్కర్ నిరాకరించడంతో ప్రియాంక చోప్రాను నియమించారు.
4) పైవేవీ సరికాదు

**24.** 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' పర్యటక రంగ ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నవారు ఎవరు?

1) సచిన్ తెందూల్కర్ 2) అమితాబ్ బచ్చన్ 3) మాధురీ దీక్షిత్ 4) నరేంద్ర మోదీ

**25.** ఎవరెస్ట్ అధిరోహించిన తొలి మహిళగా ఖ్యాతి పొందిన జుంకోతాబి 2016, అక్టోబరు 23న మరణించారు. అయితే ఆమె ఏ దేశానికి చెందినవారు?

1) నేపాల్ 2) జపాన్ 3) ఇండియా 4) తైవాన్

**26.** భారతదేశంలో నూతన కరెన్సీ ముద్రణకు సంబంధించి కిందివాటిలో సరికాని అంశం?

1) రూ.2000 నోటులో కుడి, ఎడమ అంచుల్లో ఏడు కోణీయ బ్లీడ్ లైన్లు ఉంటాయి.

2) రూ.500 నోటులో కుడి, ఎడమ అంచుల్లో అయిదు కోణీయ బ్లీడ్ లైన్లు ఉంటాయి.

3) రూ.2000 నోటులో స్వచ్ఛ భారత్ లోగో, మంగళయాన్ చిత్రం ముద్రించి ఉంటాయి.

4) రూ.500 నోటులో ఏనుగు, నెమలి, కమలం లాంటి 14 చిత్రాలతో కూడిన బెల్టులాంటి చిత్రాన్ని కింది భాగంలో ముద్రించారు.

**27.** కింది అంశాల్లో సరైంది గుర్తించండి.

ఎ) భారతదేశంలో తొలి నగదు రహిత గ్రామం ధసై (మహారాష్ట్ర)

బి) భారతదేశంలో తొలి డిజిటల్ గ్రామం అకోదర (గుజరాత్)

1) ఎ, బి రెండూ సరైనవే 2) ఎ, బి సరికాదు

3) ఎ సరైంది, బి సరికాదు 4) ఎ సరైంది కాదు, కానీ బి సరైంది

**28.** 77వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలను రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ 2016, డిసెంబరు 28న ఎక్కడ ప్రారంభించారు?

1) దిల్లీ 2) వారణాసి

3) తిరువనంతపురం 4) తిరుపతి

**29.** తాజాగా ఎన్నికలు (2017) నిర్వహిస్తోన్న రాష్ట్రాల్లో లేనిది?

1) ఉత్తర్ ప్రదేశ్ 2) పంజాబ్ 3) తమిళనాడు 4) గోవా

**30.** కేంద్ర ప్రభుత్వం దేశమంతటా ఒకే ఎమర్జెన్సీ నెంబరును ఇటీవల ప్రకటించింది. ఆ నెంబరు?

1) 122 2) 112 3) 211 4) 221

**31.** ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్‌లో ప్రతి నెల ఏ తేదీ/ రోజున గర్భిణులకు పరీక్ష నిర్వహిస్తారు?

1) 9 2) 10 3) రెండో శనివారం 4) 8

**32.** 'ఆపరేషన్ తలాష్' ఏ విమానం గాలింపు కోసం చేపట్టిన చర్య?

1) NA – 32 2) NA – 23 3) AN – 32 4) AN – 23

**33.** అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి కిందివాటిలో సరైన అంశం?

ఎ) డొనాల్డ్ ట్రంప్ డెమొక్రటిక్ పార్టీ తరపున విజయం సాధించారు.

బి) డెమొక్రటిక్ పార్టీ గుర్తు గాడిద.

సి) 45వ అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌కు 310 ఎలక్టోరల్ ఓట్లు వచ్చాయి.

డి) అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం ఎలక్టోరల్ ఓట్లు 583.

1) ఎ, సి, డి 2) బి, సి 3) బి, సి, డి 4) అన్నీ సరైనవే

**34.** ఇంధన పొదుపులో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. ఈ నివేదికను రూపొందించినవారు?

1) భారత పెట్రోలియం శాఖ 2) అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ

3) ప్రపంచ బ్యాంక్ 4) మానవ వనరుల శాఖ

**35.** మల్లి మస్తాన్ బాబు జీవిత కథను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నో తరగతిలో పాఠ్యాంశంగా చేర్చింది?

1) 7 2) 8 3) 9 4) 10

**36.** వరి దిగుబడిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్న జిల్లాలు వరుసగా?

1) నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి 2) పశ్చిమ గోదావరి, నెల్లూరు, తూర్పు గోదావరి

3) నెల్లూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి 4) ఏదీకాదు

**37.** 2016, ఆగస్టు 15న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్కడ నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు?

1) విశాఖపట్నం 2) విజయవాడ 3) అనంతపురం 4) కర్నూలు

**38.** చంద్రన్న బీమా పథకానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?

ఎ) 2016, అక్టోబరు 2న తిరుపతిలో ప్రారంభించారు.

బి) ఇందులో ప్రీమియం రూ.15 మాత్రమే.

సి) ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు చెల్లిస్తారు.

డి) అంగవైకల్యం కలిగితే రూ.3 లక్షలు ఇస్తారు.

1) ఎ, సి 2) బి, సి 3) ఎ, బి, సి 4) అన్నీ సరైనవి

**39.** మూడో విడతలో స్మార్ట్ సిటీగా ఎంపికైన ఆంధ్రప్రదేశ్ నగరం?

1) కాకినాడ 2) విశాఖపట్నం 3) విజయవాడ 4) తిరుపతి

**40.** నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో క్రిభ్‌కోతో కలిసి ఎరువుల తయారీ కర్మాగారం ఏర్పాటు చేస్తున్న కంపెనీ ఏ దేశానికి చెందింది?

1) మొరాకో 2) మొనాకో 3) యు.ఎ.ఇ. 4) జపాన్

**41.** వియత్నాంలో నిర్వహించిన 6వ ఏషియన్ యోగా ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాల సాధించిన ఏకాంబరం జ్యోష్ణవి ఏ జిల్లాకు చెందిన బాలిక?

1) కర్నూలు 2) నెల్లూరు 3) చిత్తూరు 4) అనంతపురం

**42.** 2016 డిసెంబరులో అంతర్జాతీయ కూచిపూడి నృత్య సమ్మేళనం నిర్వహించిన ప్రాంతం?

1) హైదరాబాద్ 2) విజయవాడ 3) విశాఖపట్నం 4) వెలగపూడి

**43.** ఏ దేశంలో ఇటీవల ఫెస్టివల్ ఆఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు?

1) ఆస్ట్రియా 2) అఫ్గనిస్థాన్ 3) జపాన్ 4) ఆస్ట్రేలియా

**44.** 1893, జూన్ 7న గాంధీజీని రైలు నుంచి తోసివేసిన ఏ రైల్వేస్టేషన్‌ను ప్రధాని మోదీ సందర్శించారు?

1) సెయింట్ పీటర్స్‌బర్గ్ 2) పీటర్ మారిట్జ్‌బర్గ్ 3) ప్రిటోరియా 4) పెంట్రిచ్

**45.** ఏ దేశంలో ఉన్న భారతీయులను రక్షించడానికి 'ఆపరేషన్ సంకట్ మోచన్' చేపట్టారు?

1) అఫ్గనిస్థాన్ 2) ఉత్తర సూడాన్ 3) దక్షిణ సూడాన్ 4) కొలంబియా

**46.** రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఇటీవల గాంధీజీ విగ్రహాన్ని ఏ దేశంలో ఆవిష్కరించారు?

1) ఘనా 2) దక్షిణ సూడాన్ 3) దక్షిణాఫ్రికా 4) అల్జీరియా

**47.** ట్రాన్స్ జెండర్స్‌కు పెన్షన్, రేషన్, గృహవసతి కల్పించిన తొలి రాష్ట్రం?

1) గోవా 2) మహారాష్ట్ర 3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా

**48.** జీఎస్‌టీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రం ఏది?

1) ఆంధ్రప్రదేశ్ 2) అసోం 3) ఒడిశా 4) అరుణాచల్ ప్రదేశ్

**49.** ఇటీవల నౌకాదళంలో చేరిన INSV తరణి ఏ రాష్ట్రంలో తారా – తరిణి దేవాలయానికి గుర్తుగా నిర్మించారు?

1) ఒడిశా 2) గుజరాత్ 3) మధ్యప్రదేశ్ 4) మేఘాలయ

**50.** కిందివాటిలో పీఎస్ఎల్వీ – సీ 37 కి సంబంధించి సరికాని అంశం?

1) అమెరికాకు చెందిన 96 ఉపగ్రహాలను ప్రయోగించారు.

2) భారత్‌కు చెందిన మూడు ఉపగ్రహాలు ఉన్నాయి.

3) జపాన్‌కు చెందిన ఒక ఉపగ్రహం ఉంది.

4) ఇప్పటి వరకూ భారతదేశం మొత్తం 179 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపింది.

**51.** కేంద్ర, రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేయడానికి ఏర్పడిన తొలి కమిటీ?

1) మొదటి పరిపాలనా సంస్కరణల సంఘం
2) సర్కారియా కమిటీ
3) సెతల్వాడ్ కమిటీ
4) రాజమన్నార్ కమిటీ

**52.** సర్కారియా కమిషన్‌కు సంబంధించి సరైన అంశం?

1) 1983లో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో ఎస్.ఆర్. సేన్, డి. శివరామ్ సభ్యులుగా ఉన్నారు.

2) 1987లో కమిటీ తన నివేదికను సమర్పించింది.

3) త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని సిఫారసు చేసింది.

4) పైవన్నీ సరైనవే

**53.** కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| i) రాజమన్నార్ కమిటీ | a) 1967 |
| ii) రాజ్యాంగ పునఃసమీక్షా కమిషన్ | b) 1970 |
| iii) మదన్‌మోహన్ పూంచీ కమిటీ | c) 2004 |
| iv) మొదటి పరిపాలనా సంస్కరణల సంఘం | d) 2000 |

1) i-b, ii-a, iii-d, iv-c
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-a, ii-b, iii-c, iv-d
4) i-c, ii-d, iii-a, iv-b

**54.** ఒక జాబితాలోని అంశంపై చట్టం చేసేటప్పుడు అనుకోకుండా వేరే జాబితాలోకి చొచ్చుకురావడాన్ని ఏమంటారు?

1) పిత్, సబ్‌స్టాన్స్
2) రెపుగ్నసీ సిద్ధాంతం
3) కలర్‌బుల్ లెజిస్లేషన్
4) ఏదీకాదు

**55.** కేంద్రం విధించే, కేంద్ర, రాష్ట్రాలు వసూలు చేసి, పంచుకునే పన్ను (సేవాపన్ను) గురించి వివరించే అధికరణం?

1) 268
2) 268 (A)
3) 269
4) 270

**56.** కింది అంశాల్లో సరికానిది గుర్తించండి.

1) రాజ్యసభ $\frac{2}{3}$ తీర్మానం ద్వారా రాష్ట్ర జాబితాపై పార్లమెంటు చట్టం చేయడం – 248

2) అంతర్జాతీయ ఒప్పందాల అమలు కోసం రాష్ట్ర జాబితాలోని అంశంపై పార్లమెంటు చట్టం చేయడం – 252

3) అంతర్ రాష్ట్ర నదీజలాల వివాదంలో కేంద్రానికి ఉండే అధికారం – 262

4) అంతర్ రాష్ట్ర మండలి ఏర్పాటు గురించి తెలిపేది – 263

**57.** 'గవర్నరు నియామకం సమయంలో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పనిసరిగా సంప్రదించేలా రాజ్యాంగ సవరణ చేయాలి' అని సూచించిన కమిషన్?

1) సర్కారియా కమిషన్
2) రాజమన్నార్ కమిటీ
3) రాజ్యాంగ పునః సమీక్షా కమిషన్
4) పూంచీ కమిటీ

**58.** భారతదేశానికి సంబంధించి ప్రముఖులు చేసిన వ్యాఖ్యానాల్లో సరైంది గుర్తించండి.

1) అర్ధ సమాఖ్యగా పేర్కొన్నది – కె.సి. వేర్

2) సహకార సమాఖ్య అన్నది – గ్రాన్ విల్లే ఆస్టిన్

3) బేరసారాల సమాఖ్య అన్నది – ఐవర్ జెన్నింగ్స్

4) అన్నీ సరైనవే

**59.** ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం అని సుప్రీంకోర్టు ఏ కేసులో పేర్కొంది?

1) మినర్వా మిల్స్ కేసు　2) కేశవానంద భారతి కేసు

3) గోలక్‌నాథ్ కేసు　4) బెరుబరి కేసు

**60.** కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) 358, 359 అధికరణలు ప్రాథమిక హక్కులపై జాతీయ అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని వివరిస్తాయి.

2) యుద్ధం, విదేశీ దురాక్రమణల వల్ల అత్యవసర పరిస్థితి విధించినప్పుడు 19వ అధికరణ రద్దవుతుంది.

3) సాయుధ తిరుగుబాటు వల్ల అత్యవసర పరిస్థితి విధించినప్పుడు 19వ అధికరణ రద్దు కాదు.

4) జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో 21, 22 అధికరణలు రద్దుకావు.

**61.** రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి కిందివాటిలో సరికాని అంశం ఏది?

1) రాష్ట్రపతి పదవిని ఎన్నిసార్లైనా చేపట్టవచ్చు.

2) పోలైన ఓట్లలో $\frac{1}{6}$ వ వంతు రాకపోతే ధరావతు సొమ్మును కోల్పోతారు.

3) ఎంపీ ఓటు విలువ మొత్తం ఎమ్మెల్యేల ఓటు విలువతో ఎన్నికైన మొత్తం ఎంపీలతో భాగించి లెక్కిస్తారు.

4) రాష్ట్రపతి పదవిని రెండుకంటే ఎక్కువసార్లు చేపట్టకూడదు.

**62.** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పొడిగిస్తూ, 2009లో చేసిన రాజ్యాంగ సవరణ ఏది?

1) 92　2) 93　3) 94　4) 95

**63.** **A:** రాజ్యసభ సభ్యుల పదవీకాలాన్ని రాజ్యాంగం నిర్ణయించలేదు.

**R:** పార్లమెంట్ 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం ద్వారా రాజ్యసభ సభ్యుల పదవీకాలాన్ని 6 సంవత్సరాలుగా నిర్ణయించింది.

1) A, R సరైనవి. R కి A సరైన వివరణ.

2) A, R సరైనవి. R కి A సరైన వివరణ కాదు.

3) A సరైంది, R తప్పు.

4) A తప్పు, R సరైంది.

**64.** కిందివాటిలో పార్లమెంట్‌లో కోరానికి సంబంధించి సరికాని అంశం?

1) సభాధ్యక్షుడితో సహా సభ్యుల సంఖ్యలో $\frac{1}{10}$ వ వంతు హాజరవ్వాలి.

2) లోక్‌సభ సభ్యుల కోరం 55 మంది.

3) రాజ్యసభ సభ్యుల కోరం 25 మంది.

4) సభాధ్యక్షుడు కాకుండా సభ్యుల సంఖ్యలో $\frac{1}{10}$ వ వంతు సభ్యులు హాజరవ్వాలి.

**65.** మంత్రులు లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు ఏవి?

1) నక్షత్ర గుర్తు ప్రశ్నలు　2) నక్షత్ర గుర్తులేని ప్రశ్నలు

3) స్వల్ప వ్యవధి ప్రశ్నలు　4) దీర్ఘ వ్యవధి ప్రశ్నలు

**66.** పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లుపై విస్తృతమైన చర్చ జరిగే దశ ఏది?

1) ప్రథమ పఠన దశ
2) ద్వితీయ పఠన దశ
3) తృతీయ పఠన దశ
4) రెండోసభలో బిల్లు ప్రవేశ దశ

**67.** కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) 1950, జనవరి 28న భారత సుప్రీంకోర్టు ప్రారంభమైంది.

బి) 124 నుంచి 147 వరకు ఉన్న అధికరణలు సుప్రీంకోర్టు గురించి వివరిస్తాయి.

సి) న్యాయమూర్తుల నియామక అర్హత వయసు కనిష్ఠంగా 25 సంవత్సరాలు, గరిష్ఠంగా 65 సంవత్సరాలు.

డి) లోక్‌సభ రద్దయితే న్యాయమూర్తులపై పెట్టిన అభిశంసన తీర్మానం వీగిపోతుంది.

1) ఎ, బి, సి
2) ఎ, సి
3) సి, డి
4) ఎ, సి, డి

**68.** **A:** కేంద్రం, రాష్ట్రాల మధ్య వచ్చే వివాదాలు సుప్రీంకోర్టు ప్రాథమిక విచారణ అధికార పరిధి కిందికి వస్తాయి.

**R:** రాష్ట్రాల మధ్య జరిగే నదీజలాల వివాదాలు సుప్రీంకోర్టు ప్రాథమిక అధికార పరిధిలోకి వస్తాయి.

1) A, R సరైనవి.
2) A, R రెండూ సరికావు.
3) A సరైంది, R సరికాదు.
4) A సరికాదు, R సరైంది.

**69.** కిందివాటిలో సరైన అంశాలను గుర్తించండి.

ఎ) సుప్రీంకోర్టు న్యాయసమీక్ష అధికారాన్ని శంకరీప్రసాద్ కేసులో ఉపయోగించింది.

బి) ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు సరైనవే అని ఇందిరా సాహ్నీ కేసులో చెప్పింది.

సి) ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం అని బెరుబెరి కేసులో పేర్కొంది.

డి) రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని కేశవానంద భారతి కేసులో పేర్కొంది.

1) ఎ, సి, డి
2) బి, సి, డి
3) ఎ, బి, డి
4) అన్నీ సరైనవే

**70.** అడ్‌హక్ న్యాయమూర్తుల నియామకం (హైకోర్టులో) గురించి తెలిపే అధికరణ ఏది?

1) 223
2) 224
3) 221
4) 225

**71.** హైకోర్టు న్యాయమూర్తులకు పదవీ విరమణ అనంతరం ఏ నిధి నుంచి జీతభత్యాలు చెల్లిస్తారు?

1) కేంద్ర సంఘటిత నిధి
2) రాష్ట్ర సంఘటిత నిధి
3) కేంద్ర ఆగంతుక నిధి
4) రాష్ట్ర ఆగంతుక నిధి

**72.** కిందివాటిలో సుప్రీంకోర్టు విషయంలో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) 126 నిబంధన ప్రకారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నియమితులవుతారు.

2) 127 నిబంధన ప్రకారం తాత్కాలిక న్యాయమూర్తుల పదవీకాలం ఒక సంవత్సరమే.

3) 124 (1) ప్రకారం న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం పార్లమెంట్‌కు ఉంది.

4) 143 ప్రకారం రాష్ట్రపతికి న్యాయసలహా ఇవ్వాలి.

**73.** కిందివాటిలో సరికాని అంశమేది?

1) జిల్లా స్థాయిలో మరణశిక్షను జిల్లా సెషన్స్ కోర్టు విధించవచ్చు.

2) పదవీ విరమణ చేసిన హైకోర్టు న్యాయమూర్తులు ఎక్కడా న్యాయవాద వృత్తి చేపట్టకూడదు.

3) కొలీజియం వ్యవస్థ 1993లో ఏర్పడింది.

4) 1987లో లోక్‌అదాలత్ విధానాన్ని ప్రవేశపెట్టారు.

**74.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీకి సంబంధించి సరికాని అంశం ఏది?

1) ఈ కమిటీని 1957లో నియమించారు.

2) మూడంచెల పంచాయతీ వ్యవస్థను సూచించింది.

3) స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీరహితంగా జరగాలని సూచించింది.

4) పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ అధ్యక్షులను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలని సూచించింది.

**75.** సరైన అంశాన్ని గుర్తించండి.

1) 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది.

2) 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థను తొలిసారిగా కర్ణాటక ఏర్పాటు చేసింది.

3) ఏపీ పంచాయతీరాజ్ చట్టం 1994, మే 30 నుంచి అమల్లోకి వచ్చింది.

4) పైవన్నీ సరైనవే

**76.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| i) 243(D) | a) అధికారాలు |
| ii) 243 (G) | b) రిజర్వేషన్లు |
| iii) 243 (H) | c) ఎన్నికల సంఘం |
| iv) 243 (K) | d) ఆదాయ వనరులు |

1) i-a, ii-b, iii-c, iv-d  2) i-b, ii-a, ii-d, iv-c

3) i-b, ii-a, iii-c, iv-d  4) i-d, ii-c, iii-b, iv-a

**77.** కిందివాటిలో సరైన అంశాలను పేర్కొనండి.

ఎ) గ్రామ పంచాయతీ సమావేశాలు నెలకు ఒకటి జరగాలి.

బి) గ్రామ పంచాయతీ కోరం $\frac{1}{3}$ వ వంతు.

సి) ఏపీలో గ్రామసభ సమావేశాలు ఏడాదిలో నాలుగుసార్లు జరగాలి.

డి) ఏపీలో గ్రామసభ నిర్వహణకు కోరం నిర్ణయించలేదు.

1) ఎ, బి, డి  2) ఎ, సి, డి  3) ఎ, బి, సి  4) అన్నీ సరైనవే

**78.** స్థానిక సంస్థలకు ప్రధాన ఆదాయ వనరు ఏది?

1) ఇంటి పన్ను  2) భూమి శిస్తు  3) వాహనాల పన్ను  4) ఆక్ట్రాయ్ పన్ను

**79.** కిందివాటిలో సరికాని అంశం ఏది?

1) మహిళలకు పంచాయతీల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించిన తొలి రాష్ట్రం – ఆంధ్రప్రదేశ్

2) 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన తొలి రాష్ట్రం (స్థానిక సంస్థలకు) – ఆంధ్రప్రదేశ్

3) నిర్బంధ ఓటింగ్ విధానాన్ని స్థానిక సంస్థల్లో అమలు చేసిన తొలి రాష్ట్రం – గుజరాత్

4) స్థానిక సంస్థల్లో రీకాల్ విధానాన్ని ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం – మధ్యప్రదేశ్

**80.** కిందివాటిలో నగర పాలక సంస్థల తప్పనిసరి విధి కానిది?

1) జనన, మరణాల నమోదు  2) ఇంటి నెంబర్ల కేటాయింపు

3) స్మశానవాటికల నిర్మాణం  4) ఏదీకాదు

**81.** ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్ కల్పించాలని పేర్కొంటున్న అధికరణ?

1) 16(4) 2) 16(4) A 3) 16(2) 4) 16 2(A)

**82.** ఆరో షెడ్యూల్‌లో ఎస్సీ, ఎస్టీ పాలనకు సంబంధించి పేర్కొన్న నాలుగు రాష్ట్రాల్లో లేనిది?

1) నాగాలాండ్ 2) అసోం 3) మేఘాలయ 4) మిజోరాం

**83.** కిందివాటిలో సరికాని అంశం ఏది?

1) షెడ్యూల్డ్ కులాలు అనే పదాన్ని తొలిసారిగా 1919 చట్టంలో ఉపయోగించారు.

2) 339(2) అధికరణ ప్రకారం ఎస్సీ, ఎస్టీల సంక్షేమం విషయంలో కేంద్ర ఆదేశాలను రాష్ట్రాలు పాటించాలి.

3) 371 (G) ప్రకారం మిజోరాం గవర్నర్ ఆ రాష్ట్ర గిరిజనుల కోసం అభివృద్ధి చర్యలను కోరవచ్చు.

4) ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికను అమలు చేసిన తొలి రాష్ట్రం – ఆంధ్రప్రదేశ్.

**84.** షెడ్యూల్డ్ తెగలు, కులాల పరిశోధనా సంస్థ ఉన్న ప్రాంతం?

1) కోహిమా 2) భువనేశ్వర్ 3) న్యూఢిల్లీ 4) అగర్తలా

**85.** 89వ రాజ్యాంగ సవరణ ద్వారా షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్లను వేరు చేసే నాటికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?

1) రామ్‌ధన్ 2) దిలీప్‌సింగ్ భూరియా 3) బోలా పాశ్వాన్‌శాస్త్రి 4) విజయ్ శంకర్‌శాస్త్రి

**86.** రాష్ట్ర శాసనసభలో ఎస్సీ, ఎస్టీలకు సీట్ల కేటాయింపును వివరించే అధికరణ ఏది?

1) 330 2) 332 3) 335 4) 333

**87.** ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్య ఆర్థిక, సామాజిక ప్రగతికి కృషి చేయాలని పేర్కొంటున్న అధికరణ ఏది?

1) 43 2) 46 3) 47 4) 49

**88.** కిందివాటిలో ఎస్సీ, ఎస్టీ అకృత్యాల చట్టానికి సంబంధించి సరికాని అంశం ఏది?

1) ఈ చట్టాన్ని 1989లో రూపొందించారు.

2) 1990, జనవరి 30 నుంచి అమల్లోకి వచ్చింది.

3) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75 : 25 నిష్పత్తిలో నిధులు సమకూరుస్తాయి.

4) నిందితులకు రూ. 2 లక్షల వరకు జరిమానా విధించవచ్చు.

**89.** కిందివాటిలో గవర్నర్ విచక్షణాధికారం కానిది?

1) 200 అధికరణ ప్రకారం రాష్ట్ర బిల్లును రాష్ట్రపతికి పంపడం

2) 356 అధికరణ ప్రకారం నివేదిక ఇవ్వడం

3) 213 అధికరణ ప్రకారం ఆర్డినెన్స్ జారీ

4) 15 రోజులకోసారి కేంద్రానికి రాష్ట్ర పరిస్థితిపై నివేదిక ఇవ్వడం

**90.** మన దేశంలో ఆస్తి హక్కును పొందుపరిచిన ఆర్టికల్ 300 (A) ఏ తేదీన అమల్లోకి వచ్చింది?

1) 1979, జూన్ 20 2) 1979, ఏప్రిల్ 1 3) 1978, జనవరి 1 4) 1978, జూన్ 20

**91.** ఆర్టికల్ 79 ప్రకారం పార్లమెంట్ అంటే...?

1) లోక్‌సభ, రాజ్యసభ 2) లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి

3) లోక్‌సభ, రాజ్యసభ, కేంద్ర మంత్రిమండలి 4) లోక్‌సభ, రాజ్యసభ, అటార్నీ జనరల్

**92.** రాజ్యాంగ ప్రవేశికను ఎప్పుడు సవరించారు?

1) 1974 2) 1976 3) 1978 4) 1990

**93.** ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుల నుంచి తొలగించారు?

1) 42 2) 43 3) 44 4) 46

**94.** ఏ సంవత్సరంలో ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించారు?

1) 1962 2) 1971 3) 1965 4) ఏదీకాదు

**95.** ఒక బిల్లు ఆర్థిక బిల్లు అవునో, కాదో నిర్ణయించేది ఎవరు?

1) రాష్ట్రపతి 2) స్పీకర్ 3) డిప్యూటీ స్పీకర్ 4) ప్రొటెం స్పీకర్

**96.** మంత్రిమండలి సమష్టి బాధ్యతను పేర్కొనే అధికరణం ఏది?

1) 72(3) 2) 74(3) 3) 75(3) 4) 76(3)

**97.** గవర్నర్ నియామకాన్ని ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?

1) అమెరికా 2) కెనడా 3) ఇంగ్లండ్ 4) జర్మనీ

**98.** 'ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ లక్ష్యాలు, ఆశయాల మ్యానిఫెస్టో' అని పేర్కొన్నది ఎవరు?

1) ఎం.వి. పైలీ 2) కె.సి. వేర్ 3) కె. సంతానం 4) బి.ఆర్. అంబేడ్కర్

**99.** కిందివాటిలో ఉదారవాద నియమం కాని నిబంధన?

1) 44 2) 45 3) 51 4) 41

**100.** 86వ సవరణ ద్వారా వచ్చిన 11వ ప్రాథమిక విధి ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2002 జనవరి 2) 2002 ఏప్రిల్

3) 2002 నవంబరు 4) 2002 డిసెంబరు

**101.** కిందివాటిలో సరికాని అంశం ఏది?

1) మధ్యయుగంలో దేవాలయాలు ఆర్థిక కేంద్రాలుగా పనిచేసేవని ఆర్.చంపక లక్ష్మి పేర్కొన్నారు.

2) మధ్యయుగంలో విదేశీ వాణిజ్యానికి సిరాజ్ ఓడరేవు ప్రధాన కేంద్రం.

3) రాజపుత్ర యుగంలో భూస్వాములు రైతులను పీడించేవారని అల్‌బెరూనీ పేర్కొన్నారు.

4) మధ్యయుగ ప్రధాన లక్షణం భూస్వామ్య వ్యవస్థ.

**102.** 'సుల్తాన్ కిరీటంలోని ప్రతి ముత్యం పేదరైతు కన్నీటి నుంచి కారిన రక్తపు బిందువే' అన్నదెవరు?

1) ఇబన్ బటూటా 2) అమీర్ ఖుస్రూ 3) జియవుద్దీన్ బరౌనీ 4) ఇస్సామీ

**103.** విజయనగర కాలంలో రెవెన్యూ శాఖను ఏ పేరుతో పిలిచేవారు?

1) అట్టావన 2) కందాచార 3) స్కందావర 4) నీరాంబర

**104.** అక్బర్ ప్రవేశపెట్టిన రెవెన్యూ విధానం?

1) దస్‌సాలా 2) జులాబంది 3) బందోబస్త్ 4) ఫార్మింగ్ ఔట్

**105.** 'భారతదేశం పత్తి పంటలో ప్రపంచానికే నిధి' అని పేర్కొన్నవారు?

1) ఇబన్ బటూటా 2) అథనేషియన్ నికెటిన్

3) ట్రావెర్నియర్ 4) బెర్నియార్

**106.** కింది అంశాలను జతపరచండి.

1) దివాన్–ఇ–కోహి — ఎ) అల్లావుద్దీన్ ఖిల్జీ
2) దివాన్–ఇ–రియాసత్ — బి) బాల్బన్
3) దివాన్–ఇ–ఖైరాత్ — సి) మహ్మద్ బిన్ తుగ్లక్
4) దివాన్–ఇ–బరీద్ — డి) ఫిరోజ్ షా తుగ్లక్

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
3) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
4) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి

**107.** భారత్‌లో భూస్వామ్య వ్యవస్థ అనే పదాన్ని తొలిసారిగా ఉపయోగించినవారు?

1) హర్బన్స్ ముఖియా 2) ఆర్.ఎస్. శర్మ 3) ఇర్ఫాన్ హబీబ్ 4) అన్నాదురై

**108.** దేశంలో బడ్జెట్‌ను తొలిసారిగా ప్రవేశపెట్టిన సంవత్సరం?

1) 1859 2)1860 3) 1869 4) 1870

**109.** 1834లో భారతదేశ ఎగుమతుల విలువ?

1) రూ. 75 కోట్లు
2) రూ. 15 కోట్లు
3) రూ. 75 మిలియన్ కోట్లు
4) రూ. 15 మిలియన్ కోట్లు

**110.** ఆంగ్లేయుల ఆర్థిక విధానాన్ని 'గంగా ఒడ్డున ఉన్న సంపదనంతా పీల్చి థేమ్స్ నది ఒడ్డున కక్కే స్పాంజి' లాంటిదని పేర్కొన్నవారు?

1) దాదాభాయ్ నౌరోజీ 2) ఆర్.సి. దత్ 3) సుమలివాన్ 4) డి.ఆర్. గాడ్గిల్

**111.** 'భారత మైదాన సీమలు చేనేత కార్మికుల ఎముకలతో తెల్లబారాయి' అన్నది?

1) విలియం బెంటింక్
2) విలియం గాడ్
3) విలియం స్లీమన్
4) కారల్ మార్క్స్

**112.** 1901 – 1939 మధ్య కాలంలో భారత వ్యవసాయ ఉత్పాదకత ఎంత శాతం తగ్గిపోయింది?

1) 3.8 2) 5 3) 14 4) 22.6

**113.** కిందివాటిలో సరైన అంశాలను గుర్తించండి.

ఎ) నీతి ఆయోగ్ ప్రధాన కార్యాలయం యోజన భవన్.
బి) నీతి ఆయోగ్ తొలి సి.ఇ.ఒ. అమితాబ్‌కాంత్.
సి) నీతి ఆయోగ్ ప్రస్తుత అధ్యక్షుడు అరవింద్ పనగారియా.
డి) నీతి ఆయోగ్ 2015, జనవరి 1న ఏర్పడింది.

1) ఎ, సి, డి సరైనవి 2) బి, డి సరైనవి 3) ఎ, డి సరైనవి 4) అన్నీ సరైనవే

**114.** 12వ ప్రణాళికలో కేటాయింపులను అవరోహణ క్రమంలో గుర్తించండి.

ఎ. సాంఘిక సేవలు బి. విద్యుత్ సి. రవాణా డి. గ్రామీణాభివృద్ధి

1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, బి, డి 3) బి, ఎ, సి, డి 4) ఎ, డి, బి, సి

**115.** ఇప్పటి వరకు అమలైన ప్రణాళికల్లో అత్యధిక వృద్ధిరేటును సాధించిన ప్రణాళిక?

1) 4వ 2) 8వ 3) 10వ 4) 11వ

**116.** కింది అంశాలను జతపరచండి.

1) గాంధీ ప్రణాళిక — ఎ) వినోబాభావే

2) ప్రజా ప్రణాళిక — బి) ఎం.ఎన్.రాయ్

3) సర్వోదయ ప్రణాళిక — సి) లక్డావాలా

4) నిరంతర ప్రణాళిక — డి) శ్రీమన్నారాయణ అగర్వాల్

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**117.** భారతదేశంలో నిరంతర ప్రణాళికలను అమలు చేసిన ప్రణాళిక?

ఎ) 3వ బి) 4వ సి) 5వ డి) 8వ

**118.** కిందివాటిని స్థాపించిన సంవత్సరాల ప్రకారం వరుస క్రమంలో గుర్తించండి.

ఎ) హిందుస్థాన్ షిప్‌యార్డ్

బి) భిలాయ్ ఉక్కు కర్మాగారం

సి) పారిశ్రామిక బ్యాంకు IDBI

డి) పంజాబ్‌లో తొలి రాష్ట్ర ఆర్థిక విత్త సంస్థ

1) ఎ, సి, బి, డి
2) బి, ఎ, డి, సి
3) ఎ, సి, డి, బి
4) ఎ, డి, బి, సి

**119.** కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) గరీబీ హఠావో నినాదం – 4వ ప్రణాళిక

2) 20 సూత్రాల కార్యక్రమం – 5వ ప్రణాళిక

3) 5% వృద్ధి సాధించిన తొలి ప్రణాళిక – 6వ ప్రణాళిక

4) SIDBI స్థాపన – 8వ ప్రణాళిక

**120.** 2015 – 16లో పెన్షన్ రంగంలోకి అనుమతించిన FDI ల శాతం ఎంత?

1) 100 2) 49 3) 74 4) 75

**121.** అంతర్గత రుణాలు, వడ్డీ చెల్లింపులు పెరగడం వల్ల ఏర్పడే లోటు?

1) రెవెన్యూ 2) ద్రవ్య 3) కోశ 4) ఆర్థిక

**122.** కింది అంశాల్లో సరైన వాటిని గుర్తించండి.

ఎ) దత్ కమిటీ సిఫార్సుల ప్రకారం 1969లో MRTP చట్టం చేశారు.

బి) రాఘవ కమిటీ సిఫార్సుల ప్రకారం 2002లో పోటీ చట్టం ప్రవేశపెట్టారు.

సి) విదేశీ మారక ద్రవ్య క్రమబద్ధీకరణ చట్టం (FERA) 1974, జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చింది.

డి) 2000లో FERA స్థానంలో FEMA చట్టం అమల్లోకి వచ్చింది.

1) ఎ, సి, డి సరైనవి
2) బి, సి, డి సరైనవి
3) ఎ, సి సరైనవి
4) అన్నీ సరైనవే

**123.** కిందివాటిలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీకి సంబంధించి సరికాని అంశం?

1) దీన్ని 1950 నుంచి అమలు చేస్తున్నారు.

2) ఇందులో మొత్తం 628 ఉత్పత్తులను పరిగణనలోకి తీసుకుంటారు.

3) తయారీ రంగం నుంచి అధికంగా 620 ఉత్పత్తులను తీసుకుంటారు.

4) విద్యుచ్ఛక్తి రంగంలో ఒక అంశాన్నే పరిశీలిస్తారు.

**124.** ప్రస్తుతం ఎన్ని పరిశ్రమలకు లైసెన్సింగ్ విధానాన్ని తప్పనిసరి చేశారు?

1) 8 2) 5 3) 7 4) 9

**125.** ఏ పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం జిల్లా పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు చేశారు?

1) పారిశ్రామిక తీర్మానం – 1948
2) పారిశ్రామిక తీర్మానం – 1956
3) పారిశ్రామిక తీర్మానం – 1977
4) పారిశ్రామిక తీర్మానం – 1990

**126.** కింది అంశాలను జతపరచండి.

1) ఎక్సిమ్ బ్యాంక్ ఎ) 1982
2) SIDBI (సిడ్బీ) బి) 1990
3) IRBI సి) 1985
4) నాబార్డ్ డి) 1982

1) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
2) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
4) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

**127.** కింది అంశాలను జతపరచండి.

1) వైట్ కాలర్ ఉద్యోగులు ఎ) ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తారు.
2) పింక్ కాలర్ ఉద్యోగులు బి) గుమస్తాలు
3) ఎల్లో కాలర్ ఉద్యోగులు సి) సాంకేతిక నిపుణులు
4) గ్రే కాలర్ ఉద్యోగులు డి) ఫొటోగ్రాఫర్లు

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-ఎ, 2-బి, 3-డి, 4-సి
3) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ

**128.** 2015 – 16 లెక్కల ప్రకారం అధిక సంఖ్యలో కార్మికులు ఉన్న రాష్ట్రం?

1) ఆంధ్రప్రదేశ్ 2) గుజరాత్ 3) తమిళనాడు 4) మహారాష్ట్ర

**129.** గజేంద్ర గడ్కర్ అధ్యక్షతన మొదటి లేబర్ కమిషన్‌ను ఏ సంవత్సరంలో నియమించారు?

1) 1965 2) 1966 3) 1967 4) 1968

**130.** కింది అంశాలను జతపరచండి.

1) కనీస వేతనాల చట్టం ఎ) 1948
2) గనుల చట్టం బి) 1951
3) బాల కార్మిక చట్టం సి) 1986
4) సమాన వేతన చట్టం డి) 1976

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి

**131.** గ్రామీణ వ్యవసాయ పరపతి కల్పనలో ప్రథమ స్థానం దేనికి?

1) వాణిజ్య బ్యాంకులు
2) పరపతి సంఘాలు
3) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
4) నాబార్డ్

**132.** కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) పూర్తి వికలాంగులకు చంద్రన్న బీమా పథకంలో రూ. 5 లక్షలు చెల్లిస్తారు.
2) ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలో శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే రూ. 2 లక్షలు చెల్లిస్తారు.
3) 2016లో ప్రసూతి సెలవును 26 వారాలకు పెంచారు.
4) 2015లో 46వ కార్మిక సదస్సు లఖ్‌నవూలో నిర్వహించారు.

**133.** కిసాన్ కాల్ సెంటర్ నంబరు?

1) 1551
2) 1515
3) 5151
4) 5511

**134.** కిందివాటిలో సరైన అంశాన్ని గుర్తించండి.

ఎ) పంటకోత సమయంలో కనీస మద్దతు ధర ప్రకటిస్తారు.
బి) చట్టబద్ధమైన కనీస మద్దతు ధర చెరకు పంటకు మాత్రమే అమల్లో ఉంది.
సి) జారీ ధర సేకరణ ధర కంటే ఎక్కువగా ఉంటుంది.
డి) 1965 నుంచి మద్దతు, సేకరణ ధరలను ప్రకటిస్తున్నారు.

1) ఎ, బి సరైనవి
2) ఎ, బి, డి సరైనవి
3) ఎ, సి, డి సరైనవి
4) అన్నీ సరైనవే

**135.** 2015 – 16లో భారతదేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి మిలియన్ టన్నుల్లో ఎంత?

1) 243
2) 253
3) 235
4) 325

**136.** హరిత విప్లవానికి సంబంధించి సరికాని అంశమేది?

1) 1965 – 66లో గోధుమ పంటతో ప్రారంభించారు.
2) I.R 8, జయ ఇవి గోధుమ వంగడాలు.
3) నిత్య హరితవిప్లవానికి ఎం.ఎస్. స్వామినాథన్ శ్రీకారం చుట్టారు.
4) హరిత విప్లవం పెద్ద రైతులకే మేలు చేసింది.

**137.** **A:** హరిత విప్లవం మొదట ఆహార పంటల్లో ప్రవేశపెట్టారు.

**R:** పప్పుధాన్యాలపై కూడా హరిత విప్లవం మంచి ప్రభావాన్ని చూపింది.

1) A , R రెండూ సరైనవే.
2) A , R రెండూ తప్పే.
3) A సరైంది, R తప్పు
4) A తప్పు, R సరైంది

**138.** 1960లో సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో అమలు చేశారు?

1) తూర్పు గోదావరి
2) పశ్చిమ గోదావరి
3) కృష్ణ
4) గుంటూరు

**139.** ఎం.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఎప్పుడు ఏర్పడింది?

1) 2002
2) 2004
3) 2005
4) 2006

**140.** 'హరిత విప్లవం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ పంపిణీల్లో వ్యత్యాసాలు పెరిగాయి' అన్నవారు?

1) విలియం ఎస్. గాడ్
2) ఎం.ఎస్. స్వామినాథన్
3) వి.కె.ఆర్.వి. రావు
4) యుథాంట్

**141.** కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) 2014 – 15లో అత్యధిక net state added value ఉన్న రాష్ట్రం మహారాష్ట్ర.

2) తలసరి ఆదాయం వృద్ధిరేటు పెరుగుదలలో బెంగాల్ మొదటి స్థానంలో ఉంది.

3) పంజాబ్, హరియాణాల్లో తలసరి ప్రణాళిక వ్యయం తక్కువగా ఉంది.

4) రెండో పారిశ్రామిక విధానం సంతులన ప్రాంతీయాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చింది.

**142.** ప్రాంతీయ అసమానతలు గుర్తించడానికి సైమన్ కుజ్నెట్స్ ఎన్ని కొలమానాలు ప్రతిపాదించారు?

1) మూడు 2) నాలుగు 3) ఆరు 4) రెండు

**143.** 'వ్యవసాయేతర రంగాలు అభివృద్ధి చెందకపోవడమే ప్రాంతీయ అసమానతలకు కారణం' అని పేర్కొన్నవారు?

1) సైమన్ కుజ్నెట్స్ 2) ఆచార్య రాజ్ కృష్ణ 3) కోలిన్ క్లార్క్ 4) వి.కె.ఆర్.వి. రావు

**144.** కిందివాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి.

1) వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్రీయ సమ వికాస్ యోజన 100 జిల్లాల్లో అమలవుతోంది.

2) గ్రామాలను పట్టణాభివృద్ధి కేంద్రాలుగా చేయడానికి 2016లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ ప్రారంభించారు.

3) ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకాన్ని 2016లో ప్రారంభించారు.

4) పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణానికి 2014లో వల్లభాయ్ పటేల్ జాతీయ గృహ నిర్మాణ పథకం ప్రారంభించారు.

**145.** కేంద్ర ప్రభుత్వ నిధుల పంపిణీపై సూచనల కోసం 2013లో కేంద్రం వేసిన కమిటీ?

1) ముఖర్జీ కమిటీ 2) రఘురాం రాజన్ కమిటీ

3) పి.సి. నాయక్ కమిటీ 4) ఏదీకాదు

**146.** ఏ కమిటీ సిఫారసుల మేరకు 1976లో జాతీయ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమిటీ ఏర్పాటైంది?

1) పి.సి. నాయక్ 2) దత్ 3) పాండే 4) వాంఛూ

**147.** కిందివాటిలో సరైన అంశాలను గుర్తించండి.

1) భారతదేశ కార్మిక ఉద్యమ పితామహుడు ఎన్.ఎం. లోఖాండే

2) దేశంలో తొలి నమోదిత కార్మిక సంఘాన్ని బి.పి. వాడియా స్థాపించారు.

3) 1920లో లాలాలజపతిరాయ్ అధ్యక్షతన AITUC ఏర్పడింది.

4) పైవన్నీ సరైనవే

**148.** కిందివాటిలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు సంబంధించి సరికాని అంశం?

1) 2016 ఖరీఫ్ కాలంలో ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చారు.

2) ఖరీఫ్‌లో 2%, రబీలో 1.5% ప్రీమియం చెల్లించాలి.

3) పంట నష్టం జరిగిన వెంటనే 50% రైతు ఖాతాల్లో జమ చేస్తారు.

4) 2016 – 17 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.5500 కోట్లు కేటాయించారు.

**149.** భారతదేశ తొలి కార్మికశాఖా మంత్రి?

1) వి.వి.గిరి 2) బాబూ జగ్జీవన్‌రామ్ 3) గుల్జారీలాల్ నందా 4) ఎవరూ కాదు

**150.** ఆర్థిక రాజ్యాంగంగా పేరొందిన పారిశ్రామిక తీర్మానం?

1) పారిశ్రామిక తీర్మానం – 1948 2) పారిశ్రామిక తీర్మానం – 1956

3) పారిశ్రామిక తీర్మానం – 1970 4) పారిశ్రామిక తీర్మానం – 1990

## జవాబులు

1-1; 2-2; 3-1; 4-4; 5-3; 6-3; 7-3; 8-4; 9-4; 10-2; 11-3; 12-3; 13-2; 14-4; 15-1; 16-3; 17-3; 18-1; 19-4; 20-1; 21-4; 22-1; 23-4; 24-4; 25-2; 26-4; 27-1; 28-3; 29-3; 30-2; 31-1; 32-3; 33-2; 34-3; 35-2; 36-3; 37-3; 38-3; 39-4; 40-1; 41-2; 42-2; 43-4; 44-2; 45-3; 46-1; 47-4; 48-2; 49-1; 50-3; 51-3; 52-4; 53-2; 54-1; 55-2; 56-1; 57-3; 58-4; 59-2; 60-4; 61-4; 62-4; 63-1; 64-4; 65-2; 66-2; 67-3; 68-3; 69-3; 70-2; 71-1; 72-2; 73-2; 74-3; 75-4; 76-2; 77-4; 78-1; 79-1; 80-4; 81-2; 82-1; 83-1; 84-2; 85-4; 86-2; 87-2; 88-3; 89-4; 90-1; 91-2; 92-2; 93-3; 94-4; 95-2; 96-3; 97-2; 98-2; 99-4; 100-4; 101-3; 102-2; 103-1; 104-3; 105-4; 106-2; 107-2; 108-2; 109-2; 110-3; 111-1; 112-3; 113-3; 114-1; 115-4; 116-2; 117-3; 118-1; 119-4; 120-2; 121-3; 122-4; 123-2; 124-2; 125-3; 126-1; 127-2; 128-3; 129-2; 130-1; 131-1; 132-4; 133-1; 134-2; 135-2; 136-2; 137-3; 138-2; 139-2; 140-3; 141-3; 142-1; 143-3; 144-3; 145-2; 146-1; 147-4; 148-3; 149-2; 150-2.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తునిలోని శశాంత్ స్టడీ సర్కిల్‌కు చెందిన నిపుణులు  రూపొందించారు.)**

www.eenadupratibha.net